


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం 19 సెప్టెంబర్ 2025


## పేదల అసైన్డ్ భూములపై

# దళారుల కన్ను?

### 481 సర్వే నెంబర్ 203 ఎకరాల భూమి రియల్ ఎస్టేట్ గుత్తాధిపత్యం వైపు పేదల కోసం ఇచ్చిన భూములపై రహస్య ఒప్పందాల గాలం



**కొండాపూర్ మేజర్ న్యూస్**

మల్కాపూర్ శివారులోని నేషనల్ హైవే పక్కన ఉన్న 481 సర్వేనెంబర్‌లోని 203 ఎకరాల అసైన్డ్ భూమి ఇప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో హాట్ టాపిక్‌గా మారింది. పేద రైతులకు ఇందిరమ్మ ప్రభుత్వం బతుకుదెరువు కింద ఇచ్చిన భూములపై ఇప్పుడు దళారులు, మధ్యవర్తులు, బడా బాబులు కన్నేసారు

**దళారుల పన్నాగం బయానో, భయానో**

ండలప్రాంతంలో అనుభవం కలిగిన కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు దళారులుగా మారి రైతులకు "ఎకరానికి 40 లక్షల నుండి కోటి వరకు ఇస్తాం" అంటూ మాటలు ఇస్తూ న యానో, భయానోతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్టు విశ్వసనీయ సమాచారం. పెద్ద వ్యాపారవేత్తలు, పలుకుబడి ఉన్న నాయకులతో పైరవీలు చేసి భూములను తమ అనుకూలంగా .

మిగతా 2 లో..

## నాణ్యమైన విద్య విద్యార్థుల సదుపాయాలపై ఆరా

పనులు పూర్తయిన వెంటనే ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు

జిల్లా కలెక్టర్. పి. ప్రావీణ్య

కొండాపూర్ లో ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన కలెక్టర్.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూరిబా పాఠశాలల తనిఖీ.

విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానంపై శిక్షణ అందించాలి.



**కొండపాక మేజర్ న్యూస్.....**

కొండపాక మండల కేంద్రంలో శ్రీ సత్య సాయి సంజీవని చైల్డ్ హార్ట్ కేర్ సెంటర్లోఏర్పాటుచేసిన హాస్పిటల్ లో 196 మంది చిన్నారులకు ఉచితంగా గుండెఆపరేషన్ చేయడం ఎంతో సంతోషంగా ఉందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు అదేవిధంగా హాస్పిటల్లో గర్భిణీ స్త్రీలకు ఒక హాస్పిటల్ నిర్మిస్తే వారి బాగోగులు బాగుండునని ఆయన సూచించారు సత్యసాయి ట్రస్ట్ వాళ్ళు చేసే గొప్ప కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆడ మాట్లాడారు హాస్పిటల్ కి వచ్చి పిల్లలతో తల్లిదండ్రులతో మాట్లాడడం వారి ఆనందాన్ని రోగులకు మెరుగైన

మిగతా 2 లో..

## కష్టాలను జయించి శిఖరాలను అధిరోహించిన

# జర్నలిస్ట్ శ్యామ్ ప్రసాద్

చిన్నతనం నుంచే కృషి

కష్టాలను దాటుకుంటూ ఉన్నత విద్య

మౌంట్ కిల్లిమాంజరోను విజయవంతంగా అధిరోహించిన యువకుడు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలానికి చెందిన పల్గటి శ్యామ్ ప్రసాద్ చిన్ననాటి నుంచే ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ ఎప్పుడూ



మిగతా 2 లో..

## ఏడుపాయలలో ఈనెల 22 నుండి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు...

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గ భవాని మాత సన్నిధిలో ఈనెల 22 నుండి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ వెల్లడించారు . ఈ ఉత్సవాలు ఈనెల 22వ తేదీ నుండి ఉదయంతొమ్మిదిన్నర గంటల నుండి ప్రారంభం కానున్నాయి. మొదటిరోజు ఈనెల 22 న సోమవారం పాడ్యమి పురస్కరించుకొని బాల త్రిపుర సుందరి దేవి రూపంలో (ముదురుపసుపు ) రంగులో దర్శనం ఇవ్వనున్నారు, 23న మంగళవారం విదియ రోజు శ్రీ గాయత్రీ దేవి రూపంలో (గులాబీ రంగులు )దర్శనం కానున్నారు, 24న బుధవారం తదియ సందర్భంగా శ్రీ అన్నపూర్ణాదేవి రూపంలో (నీలం రంగులో) అలంకరిస్తారు, ఈనెల 25 న గురువారం చవితి పురస్కరించుకొని





## రూ.5 వేలు ఫైన్ కడితే హరితహారంలోని

# ఏ చెట్టు అయిన కొట్టొచ్చా ?

**తూప్రాన్, మేజర్ న్యూస్:-**

రూ. 5 వేలు కడితే హరితహారం లో భాగంగా నాటిన ఏ చెట్టునైనా కొట్టు కోవచ్చా అంటూ తూప్రాన్ పట్టణ ప్రజలు ప్రశ్ని స్తున్నారు. తూప్రాన్ పట్టణంలో గత పదేళ్ల నుంచి హరితహారం లో భాగంగా ప్రతి షాపు ముందు డబుల్ లేయర్ పద్ధతిలో రెండు మొక్కలు నాటారు. అవి చాలా ఎపుగా పెరిగి పెద్దవి అయ్యాయి. చాలామందికి నీడను ఇస్తున్నాయి. కానీ, చాలామంది వ్యాపారస్తులు తమ వ్యాపారాలకు అడ్డంకిగా ఉన్నాయని, షాపు బోర్డు సరిగా కనిపించడం

మిగతా 2 లో..

# నాణ్యమైన విద్య విద్యార్థుల సదుపాయాలపై ఆరా



(మొదటి పేజీ తరువాయి..)

వైద్య సేవలు అందించాలి

విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వ చర్యలు , ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని , రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయపాలన పాటించాలనిజిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య అన్నారు. గురువారం మండల కేంద్రమైన కొండాపూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, సామాగ్రి భద్రపరచు గది, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ... ప్రభుత్వ పాఠశాలలను సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మధ్యాహ్నం భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని, విద్యార్థులకు శు ద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల పర్యవేక్షిస్తూ ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యమైన నిత్యవసర సరుకులు, తాజా కూరగాయలను వినియోగించాలని, వంట సిబ్బంది పరిశుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మండలకేంద్రంలోని పి హెచ్ సి ఆరోగ్య కేంద్రాన్ని ,ఇందిరమ్మ గృహ నిర్మాణాలను ఆకస్మికంగా సందర్శించారు . ఈ సందర్భముగా పి హెచ్ సీ ను కలెక్టర్ తనిఖీ చేసి, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జనరల్ వార్డ్ ను పరిశీలించారు. ఆస్పత్రి కి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని ఆరా తీశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. వర్షాలు పడుతున్నందున సిజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామాలలో జ్వర సర్వే లాంటి కార్యక్రమాలు నిర్వహించడం రీజనల్ వ్యాధులు వృద్ధి చెందకుండా ప్రజలకు అవగాహన కలిగించడం, మురుగునీరు గ్రామాల్లో నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కలెక్టర్ ఆదేశించారు. ఆస్పత్రికి అవసరమైన రిక్వైర్మెంట్ లు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. పి హెచ్ సి కాంపౌండ్ వాల్ కు సంబందించిన వివరాలు అడిగితెలుసుకున్నారు . ఇందిరమ్మ ఇండ్లకు బిల్లుల చెల్లింపు లో జప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లను పరిశీలిస్తూ నిర్మాణపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు . గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు చేయడం జరిగింది , అందులో ఎన్ని నిర్మాణాలలో ఉన్నాయో, ఎన్ని స్లాబ్ లెవల్ లో ఉన్నాయి , ఎన్ని బేస్మెంట్ లెవల్ ఉన్నాయ అని ఎంపీడీఓ ని అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ లెవల్, లెంటల్ లెవల్ వరకు పూర్తి అయిన వారికి లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని తెలుసుకున్నారు. ఇంకా ఫోటో కాప్చర్ చేయనవి ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే చేయాలని హౌసింగ్ ఏఈ లను ఆదేశించారు. గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి , అవి ఏ ఏ దశల్లో వున్నాయి అని పరిశీలించారు. కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్. మండల పరిషత్ అధికారి, వేణు గోపాల్, ఆర్ఐ రాజు,, ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు నిర్మాణ శాఖ అధికారులు మాధవరెడ్డి మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఏడుపాయలలో ఈనెల 22 నుండి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు...

(మొదటి పేజీ తరువాయి..)

శ్రీ వన దుర్గ దేవి రూపంలో (ఆకుపచ్చ రంగులో) దర్శనమిస్తారు, 26న శుక్రవారం చవితి సందర్భంగా శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో (పెసర రంగులో) దర్శనమిస్తారు, 27న శనివారం పంచమి సందర్భంగా లలిత త్రిపుర సుందరి దేవి గా( ముదురు నీలం రంగులో) దర్శనమిస్తారు, 28 ఆదివారం షష్టి నీ పురస్కరించుకుని మహా చండి రూపంలో (నారింజ రంగులో) దర్శనమిస్తారు, 29 సోమవారం సప్తమి మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతి దేవి రూపంలో (తెలుపు రంగు లో) అలంకరిస్తారు, 30 మంగళవారం అష్టమి సందర్భంగా శ్రీ దుర్గా దేవి రూపంలో (ఎరుపు రంగు లో )దర్శనమిస్తారు, అక్టోబర్ ఒకటవ తేదీ నవమి సందర్భంగా మహిషాసుర మర్దని రూపంలో( మెరూన్ రంగులో) అలంకరిస్తారు, అక్టోబర్ రెండో తేదీ గురువారం దశమిని పురస్కరించుకునీ శ్రీ రాజరాజేశ్వరి దేవి (పసుపు రంగులో) దర్శనమిస్తారు, కాగా 29వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు బోనాలు తీసే కార్యక్రమం, అక్టోబర్ ఒకటో తేదీ బుధవారం రోజున చండీ హెూమం నిర్వహించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ శరన్నవరాత్రి ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సింది గా ఆలయ కార్య నిర్వహణ అధికారి విజ్ఞప్తి చేశారు.

## పేదల అసైన్డ్ భూములపై దళారుల కన్ను ?

(మొదటి పేజీ తరువాయి..)

మార్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

శాశ్వత హక్కులు ఉంటే రైతులు ఇలాంటి పరిస్థితి రాదు

తాతల కాలం నుండి ఈ భూములపై పంటలు పండించుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్నాం. ఏటా రెండు పంటలు పండించే బంగారు భూములు ఇవి. కానీ అసైన్మెంట్ చట్టాల పేరుతో ఇప్పుడు మాకు ముప్పు వచ్చింది” అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అసైన్డ్ భూములపై శాశ్వత హక్కులు ఇవ్వాలి రైతులు ప్రభుత్వాన్ని కోరుతూ, “నాడు ఇందిరమ్మ కలలు కన్నట్టే పేద రైతుల భూములపై సర్వహక్కులు కల్పిస్తేనే రైతు రాజ్యం నిలుస్తుంది. మా కుటుంబాలు వ్యవసాయం చేసుకొని బ్రతుకుతున్నాం మేము ఏవరికీ అమ్మం మా జీవన ఉపాధి వ్యవసాయం మీద ఆధారపడి ఉంది నాడు మాకు అసైన్ చేసిన భూమిలో సంవత్సరానికి రెండు పంటలు పండించుకుని జీవనోపాధిని కొనసాగిస్తున్నాం అని స్పష్టంగా చెబుతున్నారు

## కష్టాలను జయించి శిఖరాలను అధిరోహించిన జర్నలిస్ట్ శ్యామ్ ప్రసాద్



(మొదటి పేజీ తరువాయి..)

వెనుకడుగు వేయలేదు. ఎవరి సహకారం లేకుండానే స్వయంకృషితో చదువులో రాణించి ఎంబీఏ పూర్తి చేశారు. కష్టకాలంలో కూడా పట్టుదలతో సాధన చేయడం ద్వారా ఆయన అనేకమందికి ఆదర్శంగా నిలిచారు.

***మౌంట్ కిల్లిమాంజరో విజయం అంతర్జాతీయ గుర్తింపు***

2019లో దక్షిణాఫ్రికాలోని అతిపెద్ద పర్వతం మౌంట్ కిల్లిమాంజరోను విజయవంతంగా అధిరోహించి గణవిజయం సాధించారు. ప్రత్యేక శిక్షణ లేకపోయినా క్రమశిక్షణ, ధైర్యం, శ్రమతో ఈ విజయాన్ని అందుకున్నారు. ఈ సాహసంతో ప్రాంతీయంగానే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ ఆయన పేరు వెలుగొందింది.

***బీసీ సంక్షేమ సంఘం నుంచి ప్రత్యేక శుభాకాంక్షలు***

ఈ రోజు ఆయన పుట్టినరోజు సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మీడియా మిత్రులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

“శ్యామ్ ప్రసాద్ వంటి యువకులు సమాజానికి మార్గదర్శకులు. వారి కృషి, పట్టుదలతో విజయాలు సాధించడం యువతకు స్ఫూర్తినిస్తుంది” అని అన్నారు.

***యువతకు స్ఫూర్తి జర్నలిస్టులకు ఒక ఆదర్శం***

జీవితంలో ఎంతటి కష్టాలు వచ్చినా పట్టుదలతో ముందుకు సాగితే శిఖరాలను అధిరోహించవచ్చని శ్యామ్ ప్రసాద్ నిరూపించారు. ఆయన ప్రయాణం యువతకు ఒక స్ఫూర్తి కాగా, కష్టాలను ఎదుర్కొని విజయం సాధించాలనే తపన ఉన్నవారికి ఒక జర్నలిస్టిక్ ప్రేరణాత్మక కథగా నిలుస్తోంది.

## రూ.5 వేలు ఫైన్ కడితే హరితహారంలోని ఏ చెట్టు అయిన కొట్టొచ్చా ?

(మొదటి పేజీ తరువాయి..)

తతంగమమంతా మున్సిపల్ అధికారుల కనుసన్నలలో జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. చాలావరకు చెట్లు నరికేసిన ప్రదేశాల చుట్టూ మున్సిపల్ సిబ్బంది కాకుల్లా తిరుగుతూ చెట్లు నరికిన షాపు యజమానులతో పెద్ద సార్ రమ్మంటున్నాడు అని చెప్పి బేరం ఆడుతారు. కనీసం 20 నుండి 30 వేలయినా ముట్టకుండా ఊరుకోరు. తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా ఆ మొత్తం డబ్బును తలా ఇంత పంచుకుంటారు. తర్వాత ఏమి ఎరగనట్టు రూ. 5 వేల ఫైన్ రాసి, గ్రూప్లో పడేస్తారు. అంతకుమించి ఎలాంటి శిక్షలు, జరిమానాలు ఉండవు. అంటే ఏ షాప్ ముందటైనా సరే తమ వ్యాపారానికి అడ్డంగా ఉందని, బోర్డు కనిపించలేని భావించిన షాప్ యజమానులు రూ. 5 వేలు చెల్లించడానికి సిద్ధంగా ఉంటే చెట్లు నరుక్కోవచ్చా అని ప్రశ్నిస్తున్నారు. ఎప్పుడు చెట్లు నరికిన రూ.5 వేలు మాత్రమే ఫైన్ రాయడం పలు అనుమానాలకు తావిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనికి మున్సిపల్ అధికారులే సమాధానం చెప్పాలి. ఇదే విషయమై మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి వివరణ కోరెందుకు ప్రయత్నించగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

# స్వచ్ఛ భారత్ కార్యక్రమం

## సేవా పక్షం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి అధ్యక్షుడు కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి

**జిన్నారం మేజర్ న్యూస్:**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని బొల్లారం మున్సిపల్ పరిధిలో గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆదేశాల మేరకు సేవా పక్షం కార్యక్రమాన్ని చేపట్టారు. లక్ష్మి నగర్ కాలనీలో మున్సిపల్ అధ్యక్షులు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలోని ఖాళీ ప్రదేశాల్లో పోగైన చెత్తాచెదారాన్ని యువకులతో కలిసి తొలగించారు. అపరిశుభ్రమైన పరిసరాలతో అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉందని మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆనంద్ కృష్ణారెడ్డి స్థానికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీలు అఖిల్, సంతోష్, సురేందర్, మోహిత్, సురేష్, బన్నీ, ధనుంజయ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.ల



## క్షేత్ర సందర్శనలు



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని చిన్నాపూర్ నాగ్వర్ మరియు రాయికోడ్ గ్రామాల్లోని 2025 సంవత్సరానికి గాను గ్రామ గ్రామానికి పంపిణీ చేసిన నాణ్యమైన విత్తనాల కార్యక్రమంలో భాగంగా కంది పంటలను క్షేత్ర సందర్శన చేయడం జరిగింది.ఇట్టి క్షేత్ర సందర్శనలో భాగంగా రాయికోడ్ మండల వ్యవసాయ అధికారి సారిక మరియు బసంత్పూర్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం కురిసిన అధిక వర్షాల వల్ల క్షేత్రస్థాయిలో నిల్వ ఉన్న నీటిని కాలువల ద్వారా తీసివేసి 19:19:19 తో స్ప్రే చేయవలసిందిగా సూచించారు, అదేవిధంగా ఎండు తెగులు సోకిన క్షేత్రాలకు కాపర్ ఆక్సిక్లోరైడ్తో డ్రెంచింగ్ చేయవలసిందిగా తెలపడం జరిగిందిఅదే విధంగా పత్తి క్షేత్రాలను కూడా సందర్శించి సంబంధిత రైతులకు పలు సలహాలు సూచనలు చేయడం జరిగింది. ఇట్టి క్షేత్ర సందర్శనలో వ్యవసాయ విస్తరణ అధికారులు నిఖిలేష్ శివకుమార్, స్వాతి మరియు పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు

## గంగమ్మ తల్లికి మత్స్యకారుల ప్రత్యేక పూజలు

**జిన్నారం మేజర్ న్యూస్**



:జిన్నారం మున్సిపల్ పరిధిలోని మంగంపేట గ్రామ సమీపంలోని బామల చెరువు, గందే వాని చెరువు, దొరవాణి చెరువులు భారీ వర్షాలకు నిండుకుండలా మారడంతో గురువారం మచ్చ కార సంఘం సభ్యులు చెరువును సందర్శించి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మత్స్య సహకార సంఘం గ్రామ అధ్యక్షుడు కట్ట రాజు ఆధ్వర్యంలో మూడు చెరువులకు కొబ్బరికాయలు కొట్టి పసుపు కుంకుమలు చల్లి పూజలు నిర్వహించారు. సమృద్ధిగా కురిసిన వర్షాలతో ఈ ఏడు పంటలు బాగా పండుతాయి అని మత్స్యకారులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు రాజు, రఘు , గణేష్ ,సత్యనారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో భారీ వర్షం

**జిన్నారం మేజర్ న్యూస్**

గత రాత్రి కురిసిన భారీ వర్షానికి జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల చెరువులు మత్తడి దూకాయి. మున్సిపల్ సమీపంలోని అక్కమ్మ చెరువు భారీ వర్షంతో నిండుకుండలా మారింది. దీంతో చెరువు నీటిమట్టం నిండి మత్తడి దూకింది. మత్తడి దూకుతున్న చెరువును చూసేందుకు స్థానికులు, రైతులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. పలు గ్రామాల్లోని చెరువులు నిండుకుండలా సమృద్ధిగా నీరు చేరడంతో పంటల సాగుపై రైతులు ఆనందం వ్యక్తం చేశారు. బుధవారం అర్ధరాత్రి దాదాపు మూడు గంటల పాటు భారీ వర్షం కురిసింది అని స్థానికులు పేర్కొన్నారు.



## ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



ప్రజా పాలన దినోత్సవం పురస్కారించుకొని కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ నియోజకవర్గంలో ని కోహీర్, న్యాల్కల్, ఝరాసంగం, జహీరాబాద్ మండలాల పరిధిలోని తహ సిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లు జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. మున్సిపల్ కార్యాలయం మున్సిపల్ కమిషనర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లలో సీఐలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది పోరాటాల త్యాగ ఫలితమే నేటి ప్రజా పాలన దినోత్సవమని వారు అన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ, మండలాల ప్రజలందరికీ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో పలువురు అధికారులు కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగిన దంపతులు భర్త మృతి:

**కొల్చారం మేజర్ న్యూస్**

కొల్చారం మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిరుడి నరసింహులు తండ్రి బాలయ్య వయసు 42 సంవత్సరాలు కులం ఎస్సీ మాల వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు ఇతనికి ఇద్దరు కూతుర్ల వివాహాలకు సుమారుగా 5 లక్షల రూపాయలు అప్పు అయినందున అప్పులు ఎలా తీర్చాలని అని నిరుడి నరసింహులు అప్పుడప్పుడు బాధపడేవాడు గత వారం రోజుల క్రితం మృతుడు నరసింహులు మరియు అతని భార్య నిరుడు యశోద అప్పు ఎలా తీర్చాలని బాధపడుతూ తేదీ 14 .9.2025 నాడు ఉదయం 11:30 గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని గడ్డి మందు నర్సింలు మరియు అతని భార్య తాగి అరుస్తుండగాఅరుపులు విని నిరుడు బాలయ్య వెళ్లి చూసి వెంటనే చికిత్స నిమిత్తము మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి తీసుకుని వెళ్ళగా ప్రథమ చికిత్స అనంతరము డాక్టర్ సలహా మేరకు గాంధీ ప్రభుత్వాసుపత్రికి తీసుకొని వెళ్లగా అడ్మిషన్ చేయగా గాంధీ ఆసుపత్రి నందు మృతుడు చికిత్స పొందుతూ నిన్న తేదీ 17.9.2025 బుధవారం నాడు సాయంత్రం 4.39 గంటల సమయంలో మరణించినాడు మృతుడి భార్య యశోద గాంధీ ప్రభుత్వాసుపత్రి లో చికిత్స పొందుతున్నది అని ఫిర్యాదుదారులకు మృతుడి తండ్రి నిరుడి బాలయ్య ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్ఐపి మోహియుద్దీన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఇంకా వివరాలు తెలియనున్నాయి.

## పుల్కల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్......

**పుల్కల్ మేజర్ న్యూస్**




పుల్కల్ మండల పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ గురువారం నాడు తనిఖీ చేశారు రికార్డులు ,కేసు ఫైళ్లు, పోలీస్ స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలించి రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తగిన సూచనలు అందజేశారు అదనంగా పోలీస్ సిబ్బంది పట్ల క్రమశిక్షణ ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించడం స్టేషన్ శుభ్రత పహారా విధులు పెండింగ్లో ఉన్న కేసులను వేగంగా పూర్తి చేయాలని శాంతి భద్రతల నిర్వహణలో మరింత చురుకుదనం ప్రదర్శించాలంటూ ఆదేశాలు జారీ చేశారు అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఒక మొక్క నాటారు పోలీస్ స్టేషన్లో పరిశుభ్రత పట్ల ఎస్పీ సంతోషం వ్యక్త పరిచారు ఎస్ఐ విశ్వజైన్ ను ప్రశంసించాడు వచ్చే దరఖాస్తుదారుల పట్ల గౌరవంగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి సత్య గౌడ్, జోగిపేట సిఐ అనిల్ కుమార్, ఎస్సై విశ్వజైన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పలు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని రేవంత్ రెడ్డిని కలిసిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి



**నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్**

నియోజకవర్గంలో పలు నిధులు మంజూరు చేయాలని గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు మెదక్ జిల్లాలో చార్మినార్ జోన్ లో కలిపి అంతారం గ్రామాన్ని కౌడిపల్లి మండలంలో కలపాలని నర్సాపూర్ నియోజకవర్గంలోని ఇంటిగ్రేడ్ స్కూల్లో మంజూరు మంజూరు చేసి నిధులు కేటాయించాలని నియోజవర్గమైన నర్సాపూర్ పట్టణంలో ఆర్డిఓ కోర్ట్ ఎమ్మార్వో అగ్రికల్చర్ కార్యాలయాలు నిర్మించాలని కొత్తగా ఏర్పడిన చిలిపిచేడ్ మాసాయిపేట్ మండలాల్లో ఎమ్మార్వో ఎంపీడీవో పోలీస్ బాణాలు నిర్మించాలని ఆర్ అండ్ బి శాఖ కింద రహదారి విస్తరణ విస్తరణకు 150 కోట్లు నిధులు మంజూరు చేసి ప్రతిపాదనలను పంపాలని పంచాయతీరాజ్ శాఖ కింద రహదారులు వంతల నిర్మాణానికి 15 కోట్లు నిధులు మంజూరు చేయాలని హైదరాబాద్ మెదక్ పిడబ్లు డి రోడ్ దౌల్తాబాద్ నుండి చిట్కుల్ వరకు పి డబ్ల్యు డి రోడ్లు రోడ్లను ప్రతిపాదనలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందించడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి నియోజకవర్గానికి అభివృద్ధి కోసం అవసరమైనంత సహకారం అందిస్తామని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డికి హామీ ఇచ్చారు

# ఆత్మీయ వీడ్కోలు :

**కొల్చారం మేజర్ న్యూస్.**



కుల్చారం మండలం సంగాయిపేట గ్రామ ప్రాథమిక పాఠశాల లో ఆత్మీయ వీధిపోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి సత్యనారాయణ రావు, గురువారం ప్రాథమిక పాఠశాల సంగయిపేట లో పదోన్నతి పై వెళ్లిన .శోభారాణి సంగాయిపేట పాఠశాలలో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమానికి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఉపేందర్ రెడ్డ మండల విద్యాధికారి సత్యనారాయణ రావు హాజరైనరు. ఉపాధ్యయ వృత్తి ఎంతో పవిత్రమైనది విద్యార్థుల భవిష్యత్తు తీర్చి దిద్దాలనీ తను వెళ్ళిన పాఠశాల ను అభివృద్ధి చేయాలని మండల విద్యాధికారి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గయ్య ఉపాధ్యాయులు జ్యోత్స్న దుర్గ ప్రసాద్ గీత సత్యనారాయణ ప్రభాకర్ రావు సిఆర్పి రాములు పాల్గొనడం జరిగింది.

# పెళ్లికి నిరాకరించారని యువతి ఆత్మహత్య

**కొండపాక మేజర్ న్యూస్.....**



ప్రేమించిన యువకుని పెళ్లి వద్దు అనడంతో పురుగుల మందు తాగి గుజరాతి రజిత 22 సంవత్సరాలు యువతి ఆత్మహత్య చేసుకున్నట్లు కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు ఇలా మండల పరిధిలోని దమ్మక్క పల్లి గ్రామానికి చెందిన గుజరాత్ చంద్రయ్య చిన్న కూతురు రజిత ఇంటర్మీడియట్ పూర్తి చేసి నర్సింగ్ చదువుకోవాలని తండ్రి చంద్రయ్య ఆమెకు తెలిపారు 7 నెలల క్రితము దూరముబంధువులైన యువకుడితో ప్రేమ కుదిరినట్లు తండ్రి చంద్రయ్యకు తెలవడంతో పెళ్లి ఇప్పుడే వద్దంటూ నర్సింగ్ పూర్తి చేసిన తర్వాత చెడ్డి చేస్తారని కూతురు రజితకుచెప్పడంతో అప్పటినుండి ఆమె నిరాశగా ఉంటూ బారి దగ్గరకు వెళుతూ బుధవారం సాయంత్రం వ్యవసాయ బాగా దగ్గరికి వెళ్లి ఇంటి దగ్గరికి వచ్చి పత్తి మందు సేవించినట్లు చంద్రయ్య తెలిపారు తల్లిదండ్రులు బావిదగ్గర నుండి ఆలస్యంగా రావడంతో అప్పటికే రజిత పురుగుల మందు తాగి వాంతులు చేసుకుంటూ ఇంటి నుండి బయటకు రావడం గమనించిన తండ్రి లోపలికి వెళ్లే చూసేసరికి పత్తి మందు సేవించినట్లు గుర్తించారు వెంటనే 108 అంబులెన్స్ కు ఫోన్ చేయడంతో హుటాహుటిన సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సనిర్వహిస్తుండగా గురువారం రాత్రి ఇంటికెళ్లినట్లు తండ్రి చంద్రియ తెలిపారు కూతురు చావుకు ఎవరి బాధ్యులు కారని ఆమె తెలిపారు తండ్రి ఫిర్యాదు మేరకు కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు చంద్రయ్యకు ఇద్దరు కూతుర్లు ఇద్దరు కుమారులు ఉన్నట్లు సామెతలు సార్

# తాహసిల్దార్ కార్యాలయన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్.

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**

భూభారతి పెండింగ్ అప్లికేషన్స్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమిద్ అన్నారు కుకునూరుపల్లి మండలం తాహసిల్దార్ కార్యాలయాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ భూ హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమల్లో ప్రజల నుండి భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను భూభారత్ చట్ట నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని తాహసిల్దార్ సుజాతకు సూచించారు. ఆయన వెంట గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ ఉన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన బి.జె.పి.....



**చేగుంట:: మేజర్ న్యూస్ ::**

తెలంగాణ విమోచన దినోత్సవం చేగుంట, నార్సింగి మండల కేంద్రాలలో భారతీయ జనతా పార్టీ బుధవారం ఘనంగా నిర్వహించింది. చేగుంట బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి నేతృత్వంలో చేగుంటలోని గాంధీ చౌరస్తా వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. అదేవిధంగా నార్సింగ్ మండల పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ నార్సింగి అంగడి బజార్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవం సందర్భంగా ఆలయాలలో పూజలు నిర్వహించారు. ఆసుపత్రులలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చినా అనంతరం కూడా తెలంగాణ ప్రాంతం నిజాం పాలనలో కొనసాగిందన్నారు . ప్రజలను హింసిస్తున్న వారి పాలన నుండి విముక్తి కలిగించి స్వతంత్ర భారతదేశంలో కలపాలన్న నిర్ణయంతో నాటి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ "ఆపరేషన్ పోలో" సైనిక చర్య ద్వారా తెలంగాణకు విముక్తి కలిగించారన్నారు. 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్రం వచ్చినా అనంతరం 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు విమోచనం లభించింది అని పేర్కొన్నారు. భారతదేశ స్వతంత్రం లాగే తెలంగాణ విమోచన దినోత్సవం ప్రభుత్వం నిర్వహించాలని ఎన్నో ఏళ్లుగా భారతీయ జనతా పార్టీ పోరాటం చేసిన అధికారంలో ఉన్న ఆయా పార్టీలు నిర్లక్ష్యం వహించడంతో,కేంద్ర ప్రభుత్వమే విమోచన దినోత్సవాన్ని నిర్వహించాల్సిందేనని ఆదేశించడంతో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనగా నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఆనాటి తెలంగాణ పోరాటయోధుల వల్లే ఈనాడు స్వతంత్రంగా జీవించగలుగుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు ఏ పేరు పెట్టిన ముస్లిం నైజాం పాలను నుండి తెలంగాణ ప్రాంత ప్రజలకు వారి నిరంకుశ పాలను నుండి విమోచనం కలిగించిన దినమనేది వాస్తవమైనదని వారన్నారు. ఈ కార్యక్రమాలలో చేగుంట నార్సింగి భాజపా నాయకులు చింతాల భూపాల్, గోవింద్,కర్ణం గణేష్ రవికుమార్, రఘువీర్ రావ్, కొండి స్వామి, చంద్రశేఖర్ గౌడ్, స్వామి,హరి శంకర్, సత్యనారాయణ చారి, నార్సింగి బిజెపి నాయకులు ఎన్నం లింగారెడ్డి, మైలారం లక్ష్మణ్, మైలారం నరసింహులు, మన్నె యాదగిరి, సందన్న కిష్టయ్య, దొంతి స్వామి, శరత్, స్వామి,నరేష్ స్వామి,మల్లారెడ్డి, రామదాసు, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



# కులాన్ని విడగొట్టేందుకే కోర్టు నోటీసులు

## -స్వార్ధ రాజకీయాల కోసం కులాన్ని విడగొట్టాలని చూస్తే సహించేది లేదు

## -కురుమ కులస్తుల ఐక్యతను దెబ్బతీసేందుకు కుట్ర



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**
ఐకమత్యంతో ఉన్న కులాన్ని విడగొట్టేందుకే కొంతమంది రాజకీయ నాయకులు తమ కులానికి చెందిన మరో వ్యక్తితో కలిసి కోర్టు నుండి నోటీసులు కుల సంఘానికి పంపించారని వెంకటాపూర్ మల్లికార్జున కురుమ సంఘం నాయకులు అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో 60 మంది కురుమ కులస్తులు కుల సంఘం కార్యాలయం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం మే నెలలో కులం తరపున తలా రెండు లక్షల రూపాయలు వేసుకొని గ్రామంలో రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేశామని, అందులో బీరప్ప దేవాలయ నిర్మాణం చేసి అంగరంగ వైభవంగా దేవాలయ నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. కాగా దేవాలయ నిర్వహణ కోసం ఆ భూమిని తమ కులానికి చెందిన కోటగిరి ఆంజనేయులు అనే వ్యక్తికి లీజుకు ఇవ్వగా, అతను ఆ పొలంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడడమే కాకుండా సంవత్సర కాలంగా ఎలాంటి లీజు డబ్బులు చెల్లించలేదని అన్నారు. డబ్బులు చెల్లించమని అడిగితే తిరిగి తమ కుల సంఘం సైతం తనదే అంటూ నోటీసులు పంపించాడని తెలిపారు. దీంతో తాము అతడి లీజు అగ్రిమెంట్ ను రద్దు చేయగా, కొంతమంది గ్రామానికి చెందిన లీడర్ల సహాయంతో కులానికే కోర్టు నుండి మళ్లీ నోటీసులు పంపించాడని, స్వార్ధ రాజకీయాల కోసం తమ కులాన్ని విడగొడితే సహించేది లేదని అన్నారు. ఒక వ్యక్తి కోసం తమ కులానికి చెందిన 60 మంది వ్యక్తులను తరచుగా పోలీస్ స్టేషన్ కు పిలిపించడం ఇబ్బందిగా ఉందని, ఇప్పటికైనా ఇలాంటి పనులను మానుకోవాలన్నారు. ఇప్పటికైనా కుట్రలు మానుకొని తమ కులంపై కక్షపూరిత చర్యలు మానుకోవాలని లేనిపక్షంలో కులస్తులంతా ఏకమై నిరసనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కోటగిరి ఎల్లయ్య, నాయకులు బట్ట ప్రభాకర్, కోటగిరి ప్రభాకర్, పులి సత్తయ్య, బట్ట కనకయ్య, బట్ట చిన్న కనకయ్య, కోటగిరి కనకయ్య, కనకయ్య, బంతి స్వామి, ఏంటి స్వామి, పులి చంద్రం, శ్రీకాంత్, పోతుగంటి రాములు తదితరులు పాల్గొన్నారు.

# బి.జే.పి స్వచ్ఛభారత్ కార్యక్రమం

**చేర్యాల మేజర్ న్యూస్ ....**




చేర్యాల మండలంలోని కడవేర్గు గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు గౌడ్ అద్వర్యంలో శివాలయం వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. అలాగే పారిశుద్ధ్య కార్మికులకు సన్మాన%ూ% చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకలు ఉమారాణి విచ్చేసారు వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సెప్టెంబర్ 17 వ తేదీ నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు రాష్ట్ర పార్టీ ఇచ్చిన సేవా కార్యక్రమాలు తప్పకుండా ప్రతి మండలంలో నిర్వహించాలని అన్నారు అలాగే కరోనా సమయంలో పారిశుధ్య కార్మికులు స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించినందుకు వారిని సన్మానించి కాళ్లు కడిగిన ఏకైక వ్యక్తి మన నరేంద్ర మోడీ అని భారత్ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు చేసిన అభివృద్ధి పథకాలను గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్, సీనియర్ నాయకులు ముచ్చంతుల సిద్ధారెడ్డి, సేవా పక్వాడ్ మండల కన్వీనర్ మడికొండ శ్రీనివాసరావు, కుర్రారం బాల నర్సయ్య, మండల ఉపాధ్యక్షులు బయ్యారపు యాదగిరి, పట్టణ కార్యదర్శి వెలుగుల వినయ్ కుమార్, బూత్ అధ్యక్షులు చల్ల బాల్ రెడ్డి,చిన్నమల్ల రాజు కందుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇంటర్మీడియట్ దశకీలకం.....




## జిల్లా విద్యాధికారి రవీందర్ రెడ్డి...

**మద్దూర్/మేజర్ న్యూస్....**
విద్యార్థులకు ఇంటర్మీడియట్ దశ కీలకమని, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని సిద్దిపేట డి ఐ ఈ ఓ రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ విద్యార్థులు, ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు వెల్కమ్ పార్టీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు..రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలను తీర్చిదిద్దుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు అనేక సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని కళాశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన కోరారు. నేను కూడా ప్రభుత్వ విద్యను అభ్యసించి ఈ ఉన్నత ఉద్యోగాన్ని సాధించినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఏదో ఒక గోల్ పెట్టుకొని మంచిగా చదివి వారి గోల్ సాధించాలని ఆయన కోరారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం జిల్లా విద్యాధికారి రవీందర్ రెడ్డి, మండల విద్యాధికారి ఎంఈఓ వరదరాజు లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ శ్రీను, ఎంఈఓ వరదరాజులు, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్, అధ్యాపకులు ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీని సద్వినియోగం చేసుకోవాలి.....

**మద్దూరు/మేజర్ న్యూస్....**



తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టి ఓ ఎస్ ఎస్) ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ వరదరాజు సూచించారు. సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ చదువు మధ్యలో మానేసి పదవ తరగతి ఇంటర్మీడియట్ లో ఫెయిల్ అయిన విద్యార్థులకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా మంచి అవకాశం కల్పించిందని అన్నారు. చదువు మధ్యలో మానేసి పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షలు రాయాలనుకునే విద్యార్థులు ఓపెన్ పదవ తరగతి ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాసుకోవచ్చని అన్నారు. ఓపెన్ పదవ తరగతి రాసేవారు స్టడీ సర్టిఫికెట్, టిసి, కులం సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఇంటర్మీడియట్ రాయాలనుకునేవారు టెన్త్ పాస్ సర్టిఫికెట్, లేదా ఇంటర్ ఫెయిల్ అయిన సర్టిఫికెట్ వెంట తీసుకువచ్చి నిర్ణీత రుసుము చెల్లించి మద్దూర్ రేబర్తి పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ వరదరాజు సూచించారు. మరిన్ని వివరాల కోసం 789359 7519 నెంబర్ కి సంప్రదించాలని సూచించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పెషేంట్లకు పండ్ల పంపిణీ-

**దుబ్బాక మేజర్ న్యూస్:**



దుబ్బాక పట్టణంలో బీజేపీ దుబ్బాక పట్టణ అధ్యక్షుడు దోరగొల్ల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా శ్రీ బాలాజీ దేవస్థానంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ మాజీ కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి బీజేపీ శ్రేణులతో కలిసి ఆలయ అర్చకులచే ప్రత్యేక పూజలు చేపట్టారు.అనంతరం దుబ్బాక ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిలో పెషేంట్లకు పండ్ల పంపిణీ అనంతరం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా దుబ్బాక ఛత్రపతి శివాజి విగ్రహం వద్ద బీజేపీ శ్రేణులు జాతీయ పథకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ వేడుకలో దుబ్బాక బీజేపీ నేతలు పాల్గొని పార్టీ కార్యాచరణలను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు కనబరిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో సుపరిపాలన అందిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో నిండు నూరేండ్లు జీవిస్తూ దేశ సేవలో ఉండాలని ఆకాంక్షిస్తున్నామని మరోసారి పీఎం నరేంద్రమోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నమన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బోయ రాజశేఖర్ దుబ్బాక మున్సిపల్ కార్యవర్గం ఆకుల నరేష్, గట్టు ప్రసాద్ రమణ రెడ్డి మెరుపుల సాయి గౌడ్ గవ్వల రమేష్,లోకని రాజేందర్ చెరుకూరి శ్రీశైలం యాదవ్ మహిళా నాయకురాలు నవ్యరెడ్డి కవిత శివ పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు ఎంపికైన...

# తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు...



**దుబ్బాక మేజర్ న్యూస్:**

తెలంగాణ మోడల్ స్కూల్ లచ్చపేటలో చదువుతున్న 9, 10వ తరగతి విద్యార్థులు బుధవారం సిద్దిపేట టిటిసి భవన్ లో జరిగిన జిల్లా స్థాయి కళా ఉత్సవ పోటీలలో నాలుగు విభాగాలలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.మొత్తం 12 విభాగాలలో జరిగిన ఈ పోటీలలో థియేటర్ ఆర్ట్ విభాగం- డ్రామాలో పదవ తరగతి విద్యార్థులు నాజియా గ్రూప్ ప్రథమ స్థానం, 3థర్డ్ ఆర్ట్ వ్యక్తిగత విభాగం లో పదవ తరగతి ఐశ్వర్య ప్రథమ స్థానం, త్రీడీ ఆర్ట్ సమూహ విభాగం లో పదవ తరగతి విద్యార్థిని సృజన స్థానం, 2డి ఆర్ట్ విభాగం- డ్రాయింగ్ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థి క్రాంతి కుమార్ ద్వితీయ స్థానం పొందినట్లు కార్యక్రమ నిర్వాహకులు రమేష్ ప్రకటించారు.పాఠశాల నుండి పాల్గొన్న ఆరు విభాగాలలో నాలుగు విభాగాలలో ప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లనున్న విద్యార్థులను మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మీ నరసవ్వ పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ బుచ్చిబాబు ఉపాధ్యాయ బృందం సిఆర్పి టి నవీన్ లను అభినందించారు.



# మత్తడి దుంకుతున్న రాజగోపాలపేట పెద్ద చెరువు

## మూడేళ్ల తరువాత నీరు చేరడంతో రైతుల్లో ఆనందం



**మేజర్ న్యూస్, నంగునూరు:-**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని రాజగోపాలపేటలోని పెద్ద చెరువు అలుగు పారుతోంది. సిద్దిపేట నియోజక వర్గంలోని అత్యంత పెద్ద చెరువుల్లో ఒకటైన రాజగోపాలపేట పెద్ద చెరువు మూడేళ్ల తర్వాత పూర్తి స్థాయిలో నీటితో కళకళలాడుతోంది. మూడేళ్ల తర్వాత చెరువు అలుగు పారుతుండటంతో ఈ ప్రాంత రైతుల్లో ఆనందం నెలకొంది. ఈ చెరువులో ఒకసారి నీరు చేరితే మండలంలోని వివిధ గ్రామాల్లో రెండేళ్ల వరకు సాగునీటికి కొరత ఉండదనే నానుడి ఉంది. ఈ ప్రాంతంలో కరవు పరిస్థితులను 1998లో అధ్యయనం చేసిన అప్పటి రవాణా శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో సిద్దిపేట కోమటి చెరువు మత్తడి నుంచి మందపల్లి వాగు ద్వారా వెళుతున్న నీటిని మిట్టపల్లి చెరువులోకి తరలించేందుకు నర్సాపూర్, రంగధాంపల్లి, మిట్టపల్లి, ముండ్రాయి గ్రామాల్లోని చెరువులను కలుపుతూ రాజగోపాలపేట పెద్ద చెరువులోకి కట్టు కాలువను తవ్వించారు. ఈ కట్టు కాలువను రూ.మూడు కోట్లతో తవ్వించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కేవలం నాలుగు సార్లు మాత్రమే చెరువు నిండింది. ఇటీవల ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు వరద వచ్చి చేయడంలో రాజగోపాలపేట చెరువులోకి నీరు చేరడంతో చెరువు నిండుకుండలా మారింది. వరద వచ్చి చేరుతుండటంతో గురువారం ఉదయం నుంచి అలుగు పారుతోంది. దీంతో ఈ ప్రాంత రైతులు చెరువు వద్దకు వచ్చి గంగమ్మకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

# ఈ నెల 20.21న రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించనున్న. మేడ్చల్ డి సి పి మధుకర్ స్వామి.

**దుబ్బాక మేజర్ న్యూస్:**

అక్బర్ పేట భూంపల్లి మండలం కేంద్రలో మేడ్చల్ డిసిపి మధుకర్ స్వామి ఆధ్వర్యంలో ఈనెల 20,21 దుబ్బాకలో జరగబోయే రాజకీయ నాయకత్వ శిక్షణ తరగతుల వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. సందర్భంగా అయన మాట్లాడుతూ యువతీ యువకులు రాజకీయాల్లో వచ్చి సేవ చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సేవ చేయడం అభినందనీయం



**మేజర్ న్యూస్, నంగునూరు:-**

నిరుపేదలకు సేవ చేయడం అంటే భగవంతునికి సేవ చేయడమేనని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నాగరాజు పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాగుల వీరారెడ్డి పేర్కొన్నారు. నాగరాజు పల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు అనుముల వీరేశం మిత్రుడైన ఆధ్య కంటి ఆసుపత్రి వైద్య నిపుణుడు డాక్టర్ బాలకిషన్ ఆధ్వర్యంలో గురువారం నాగరాజు పల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో విద్యార్థులు, గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కంటి వైద్య నిపుణుడు డాక్టర్ బాలకిషన్ పాల్గొని విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణుడు బాలకిషన్ మాట్లాడుతూ నిరుపేదలకు సేవ చేయడానికి తాము ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని చెప్పారు. తమ ఆసుపత్రి సేవలు వినియోగించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారిని ఆధ్య కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనుముల వీరేశం, గ్రామస్తులు పాల్గొని ఆధ్య కంటి ఆసుపత్రి వైద్యులను సన్మానించారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు.....

**మద్దూర్/మేజర్ న్యూస్...**




ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు ఉన్నాయని మద్దూర్ మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో బూరెల రామకృష్ణ అన్నారు. గురువారం మద్దూరు మండలంలోని సలకాపూర్ గ్రామంలో రెండవ విడత ఆయిల్ ఫామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రామకృష్ణ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ రెండో విడత ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందన్నారు. ఈరోజు సలాకాపూర్ గ్రామానికి చెందిన పరిపాటి కొండల్ రెడ్డి రైతు యొక్క తొమ్మిది ఎకరాల భూమిలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. మద్దూరు మండలం వ్యాప్తంగాగ గ్రామాలలో 800ల ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నట్లు ఇంకా 100 ఎకరాల మొక్కలకు డీడీలు కట్టి ఉన్నాయని తెలిపారు. సిద్దిపేట జిల్లాలోని నంగునూరు మండలంలో మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని అక్టోబర్ నెలలో ప్రారంభించుకోవడం జరుగుతుందని సూచించారు. మార్కెట్ మించిన ఎటువంటి ఇబ్బంది లేకుండా రైతులకు ఆయిల్ ఫ్యాక్టరీ అందుబాటులో ఉంటుందని సూచించారు. ఇతర పంటలతో పోలిస్తే ఆయిల్ ఫామ్ సాగు ద్వారా రైతులకు అధిక లాభాలు ఉన్నాయని అన్నారు. రైతులు ఆయిల్ ఫామ్ పంటలు సాగు చేసి అధిక లాభాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజు, ఏ ఈ ఓ కల్పన, అనూష, ఫీల్డ్ ఆఫీసర్ రాకేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ పూట పస్తులేనా

## పంచాయతీ కార్మికులకు ఇప్పటికైనా వేతనాలు ఇవ్వరా



**కొండపాక మేజర్ న్యూస్....**

గ్రామపంచాయతీ కార్మికకు పెండింగ్లో ఉన్న వేతనాలుపండగ పూట అయిన అందించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నరసయ్య గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం మండల పరిధిలోని వెలికట్ట చౌరస్తా వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికుల వేతకులను మూడు మిర్యాల నుండి పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే అందించి వారి కుటుంబాలు పండగపూటైనా సంతోషంగా ఉండాలని ఆయనదే తెలిపారు పండగ పూట వేతనాలు వేయకపోతే వారి కుటుంబ సభ్యులందరూ పస్తులు ఉండవలసి వస్తుందని ఆయన అన్నారు కార్మికులకు కనీస వేతనము 26 వేల రూపాయలు చెల్లించి మల్టీపర్పస్ జిల్లాని రద్దు చేయాలని ప్రభుత్వాలు తాగేతులందరికీ జనవరి 2025 సంవత్సరం నుండి ఒకటో తారీకు నుండి 5వ తేదీ వరకు గ్రీవెన్స్ సెల్ ద్వారా వారి అకౌంట్లో వేతనాలు చెల్లించాలని కార్మికులకు సబ్బులు నూనె చెప్పులు దుస్తులు ఇతర పనిముట్లు ఇవ్వడం లేదని ఆయన వ్యక్తం చేశారు గతంలో గ్రామ పంచాయతీ కార్మికులకు ఇన్సూరెన్స్ కట్టించాలని మరికొందరిని మర్చిపోయారని ఆయన గుర్తు చేశారు గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వకుండా కార్యాపన చేస్తుందని వెంటనే ప్రభుత్వము గుర్తింపు కార్డులు అందజేయాలని అన్నారు లేదు పక్షంలో పనులు బంద్ పెట్టి ఆంధ్రలో కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎం ప్లాయిస్ పర్కట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ జిల్లా నాయకులు కొమురయ్య మండల నాయకులు నర్సింలు నారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు

# మౌత్ ఫ్రెష్‌గా ఉండాలంటే..



భారతీయ వంటింట్లో ఉల్లిపాయలు తప్పకుండా ఉంటాయి. ఏది వండాలన్న ఇది కావాల్సిందే. కొంతమందికి పచ్చి ఉల్లిపాయలు తినే అలవాటు ఉంటుంది. అయితే వీటిని పచ్చిగా తింటే నోటి దుర్వాసన వస్తుందని చాలా మంది వెనకడుగు వేస్తారు. కానీ కొన్ని చిట్కాలు పాటిస్తే ఈ దుర్వాసనకు చెక్ పెట్టవచ్చు. అవేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం..పచ్చి ఉల్లిపాయలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో సల్ఫర్, పొటాషియం, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్త నాళాలను శుభ్రం చేయడంలో, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అయితే ఉల్లిపాయల తిన్నాక వచ్చే నోటి దుర్వాసన చాలామందిని ఇబ్బంది పెడుతుంది. ఈ వాసన రాకుండా ఉండాలంటే ఈ చిట్కాలు పాటించండి..పచ్చి ఉల్లిపాయలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో సల్ఫర్, పొటాషియం, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్త నాళాలను శుభ్రం చేయడంలో, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి.ఈ వాసన రాకుండా ఉండాలంటే ఈ చిట్కాలు పాటించండి.. నిమ్మకాయ లేదా వెనిగర్‌లో: పచ్చి ఉల్లిపాయలు తినే అలవాటు ఉన్నవారు వాటిని తినడానికి ముందు నిమ్మరసంలో లేదా వెనిగర్‌లో నానబెట్టడం మంచిది. ఈ పద్ధతి హోటళ్ళలో ఎక్కువగా చూస్తుంటాం. ఇలా చేయడం వల్ల ఉల్లిపాయల దుర్వాసన కలిగించే పదార్థాలు తటస్థీకరించబడతాయి.

# యూరియా కొరకు రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదు :

### జిల్లా వ్యవసాయాధికారి డా " శివప్రసాద్ .

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**



యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయాధికారి డా " శివప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు జిల్లాలో యూరియా సరఫరా జరుగుతున్న తీరుపై వ్యవసాయ శాఖ అధికారులు, పర్యవేక్షణ నిర్వహిస్తున్నారని తెలిపారు . జిల్లా లో 38873 మెట్రిక్ టన్నుల యూరియాకి ఇప్పటివరకు 31111 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయినట్లు ఆయన తెలిపారు.మండలాలలో 514 మెట్రిక్ టన్నుల యూరియా డీలర్ల వద్ద నిల్వ ఉండగా, మార్కుఫైడ్ శాఖ వద్ద బఫర్ స్టాక్ యూరియా 333 ఉన్నట్లు తెలిపారు. జిల్లాకు 6912 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రావాల్సి ఉందన్నారు. ఈ నెల ఆఖరి వరకు యూరియా సరఫరా అవుతుందని తెలిపారు.

# బాలల హక్కుల పరిరక్షణ కోరకు శిశు సంక్షేమం

### జువెనైల్ సంక్షేమ శాఖలు కి సంబందించిన వారితో కన్వర్జెన్స్ మీటింగ్ సిడబ్ల్యూ,సి చైర్మన్ రాజిరెడ్డి




**సంగారెడ్డి మేజర్ న్యూస్....**

జిల్లా న్యాయ సేవ్వాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య న్యాయ సేవాసదన్ సంగారెడ్డి నందు బాలల హక్కుల పరిరక్షణ కోరకు శిశు సంక్షేమం మరియు జువైనైల్ సంక్షేమ శాఖలు కి సంబందించిన వారితో గురువారం నాడు కన్వర్జెన్స్ మీటింగ్ ను నిర్వహించడం జరిగింది. మీటింగ్ నందు సి డబ్ల్యూ సి చైర్మన్ మరియు జువైనల్ జస్టిస్ బోర్డు సభ్యుడు మరియు జిల్లా బాలల రక్షణ విభాగం సఖి ,భోరస వాళ్ళు వారి షాకలు నిర్వహించేవి మరియు కలిగె సమస్యలు గురించి న్యాయమూర్తి తోచెప్పుకోవటం జరిగింది.మరియు జడ్జి వారితో పిల్లల హక్కులకు భంగం కళింగించొద్దని,వారి హక్కులు కాపాడాలని,వాడికి ఉచిత న్యాయసేవలు మా సంస్థ అందిస్తానని తెలిపారూ.ఈ సమావేశం నందు న్యాయమూర్తి .బి.సౌజన్య సి డబ్ల్యూ సి చైర్మన్ రాజిరెడ్డి ,జువైనల్ జస్టిస్ బోర్డ్ మెంబర్, డిసిపియు రత్నం,జువైనల్ పోలీస్ యూనిట్,సఖి ,భరోసా చైల్డ్‌లైన్ వారు పాల్గొన్నారు.ద

# ఇక టూత్‌బ్రష్‌లకు గుడ్‌బై చెప్పాల్సిందే..

దంతాల ఆరోగ్యానికి టూత్‌పేస్ట్‌లు, బ్రెష్ వాడడం కంటే ప్రకృతిలో సహజంగా లభించే మూలికలు, వేప, వంటి చెట్ల కొమ్మలను ఉపయోగించడం ఉత్తమని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వీటిని ఉపయోగించడం వలన ఆరోగ్యంతో పాటు తెల్లటి దంతాలు కూడా సొంత చేసుకోంచ్చంటున్నారు. ఇంతకు వీటి వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం.దంతాల ఆరోగ్యం కోసం మనం ఇప్పుడు ఎక్కువగా టూత్‌పేస్ట్‌లు బ్రెష్‌లు వాడుతున్నాం. కానీ దంతాలు పసుపు రంగులోకి మారడానికి, చిగుళ్ళు బలహీనపడటానికి ఇదే కారణమని చాలా మందికి తెలియదు. ఇవేవీ అందుబాటులో లేనప్పుడే మన పెద్దవాళ్లు ప్రకృతిలో సహజంగా దొరికే మూలకాలు, చెట్ల కొమ్మలతో పళ్లు శుభ్రం చేసుకునేవారు. కొన్ని గ్రామాల్లో, ఈ వేప, అకాసియా కర్రలను ఇప్పటికీ ఉపయోగిస్తున్నారు. కాబట్టి మనం కూడా మన పెద్దలు ఉపయోగించిన ఈ పద్ధతిని పాటిస్తే, మన దంతాలు ఆరోగ్యంగా ఉంటాయని ఆయుర్వేద నిపుణులు చెబుతన్నారు.మనకు ప్రకృతిలో దొరికే మూలికల కర్రలతో దంతాలను శుభ్రంచేసుకోవడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నారు. వేప, అకాసియా లేదా కరంజా వంటి చెట్ల కర్రలతో తయారు చేయబడిన సహజ టూత్ బ్రష్‌లతో పళ్లు తోముకోవడం ద్వారా దంతాలు ప్రకాశవంతగా మెరవడంతోపలు దృడంగా మారుతాయి. అలాగే చిగుళ్ళకు మంచి మసాజ్ లభిస్తుంది. అంతేకాకుండా నోటిలో ఉన్న బ్యాక్టీరియా కూడా తొలగిపోతుంది.వీటిని ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలుసహజ క్రిమినాశక: వేప, అకాసియా కర్రలు చేదుగా ఉంటాయి. కాబట్టి ఇవి యాంటీ బాక్టీరియల్, క్రిమినాశక లక్షణాలను కలిగి ఉంటాయి. వీటిని నమలడం వల్ల ఫైబర్స్ దంతాల మధ్య చొచ్చుకుపోయి చిక్కుకున్న ఆహారం, ఫలకాన్ని తొలగిస్తాయి.అలాగే చిగుళ్ళను సున్నితంగా మసాజ్ చేస్తుంది, ఇది రక్త ప్రసరణను పెంచుతుంది, చిగుళ్ళను కూడా బలపరుస్తుంది.పసుపు రంగు పోతుంది: ఈ ప్రకృతి మూలకాలను క్రమం తప్పకుండా వాడటం వల్ల దంతాల పళ్లపై ఉన్న పసుపు వర్ణం, పాచి తొలగిపోయి, తెల్లటి మెరిసే దంతాలను మీరు పొందుతారు. అలాగే ఈ కర్రలు నోటి దుర్వాసనను తొలగిస్తాయి.

# కోర్టు ఆవరణలో న్యాయవాదుల నిరసన ప్రదర్శన




**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని చేపట్టిన నిరసన దీక్షను నిన్న సాయంత్రం పోలీసులు భగ్నం చేయడం జరిగింది దీనికి నిరసనగా గురువారం న్యాయవాదులందరూ కోర్టు విధులు బహిష్కరించి కోర్టు ముందు ధర్నా చేయడం జరిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలని అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ప్రభుత్వం స్పందించి న్యాయవాదులు రక్షణ చట్టం తీసుకొచ్చేవరకు ఈ ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు ఉపాధ్యక్షులు భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేష్, కార్యవర్గ సభ్యులు మల్లేశం, శ్రీకాంత్, శ్రీనివాస్, మంజుల రెడ్డి, బుచ్చయ్య, సుభాష్ చందర్, నరసింహ, మాణిక్ రెడ్డి, రాములు, దత్తాత్రి, భాస్కర్ వీరితోపాటు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# పేకాట స్థావరం పై పోలీసుల దాడి

## -20వేల నగదు, 4 బైక్ లు స్వాధీనం

**సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్:**

పేకాట స్థావరం పై దాడి చేసి 20 వేల నగదు తో పాటు, 4 బైక్ లు, 7 మొబైల్ ఫోన్ల ను స్వాదీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు. గురువారం సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీదేవి పల్లి గ్రామ శివారు పాతూరి విజేందర్ వ్యవసాయ పొలం షెడ్డులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారంతో బుధవారం అర్ధరాత్రి వారు రూరల్ పోలీసులతో కలసి వెళ్లి రైడ్ చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 20,153, 07 మొబైల్ ఫోన్లు, 04 మోటార్ బైక్ లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు.

# పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ.....



**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు గురువారం దసరా కానుకగా నూతన దుస్తులు,మాజీ సర్పంచ్ ఐలం శివ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన భూమిక పోషిస్తున్న కార్మికులను గౌరవించుకోవడం మన కర్తవ్యం మని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య కొంతం కరుణాకర్ మల్లం ఐలయ్య డాకూర్ భూమయ్య గ్యారమైన స్వామి నాగులపల్లి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# బంగారు గొలుసును దొంగలించిన మహిళా అరెస్ట్

## జోగిపేట ఎస్ఐ పాండు గౌడ్

**అందోల్ మేజర్ న్యూస్:**



ఈ నెల 8న జోగిపేట బస్టాండ్ లో బంగారు గొలుసు దొంగతనం జరిగిన కేసులో మహిళను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు జోగిపేట ఎస్సై పాండు తెలిపారు. గురువారం కేసు కు సంబంధించిన వివరాలు ఆయన వివరించారు. ఈనెల 8న మనూరు మండలం ఉసిరిక పల్లి గ్రామం చెందిన పార్వతమ్మ అనే మహిళ జోగిపేట బస్టాండ్ నుంచి వట్టిపల్లి వైపు వెళ్లేందుకు బస్సు ఎక్కుతుండగా ఆమె బ్యాగులో నుంచి 9 తులాల అభరణాలు చోరీచేసిన సంఘటన పాఠకులకు విదితమే. ఈ కేసు విచారణలో కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా లోని హర్భర్ గ్రామం చెందిన కలి శ్వేత %అబ% అరెస్టు చేసి విచారించగా నేరం ఒప్పుకున్నట్లు ఆయన తెలిపారు. ఆమె వద్ద నుంచి 3 తులాల బంగారు ఆభరణాలు రికవరీ చేసినట్లు ఆయన తెలిపారు. సంగారెడ్డి కోర్టుకు రిమాండ్కు పంపినట్లు ఆయన తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం....



## చదువు నేర్పిన గురువులకు సన్మానం...

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్1973-75 బ్యాచ్ మరియు పదవ తరగతి 1972-73 బ్యాచ్ విద్యార్థులు నంది కంది సమీపంలోని పట్నం హైవే రెస్టారెంట్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చదువులు నేర్పిన గురువులు గురునాథ్ రెడ్డి. వేమారెడ్డి ప్రభాకర్. వేణు గోపాల్. లక్ష్మయ్య. రామచంద్ర రెడ్డి. ప్రతాప్ రెడ్డి. రామచంద్రయ్య. ప్రభుత్వ జూనియర్ కళాశాల సుమలత. ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్ లు హాజరైనారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించి అనంతరం గురువులను శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు గురువులు మాట్లాడుతూ. విద్యతోనే విలువలు పెరుగుతాయని చదువులు నేర్పిన గురువులను గుర్తించి పూర్వ సమ్మేళనం కార్యక్రమం ద్వారా గురువారం సన్మానించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఎక్కడ ఉన్నా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కటకం రమేష్. బక్క ప్రభు. అర్జున్ రావు. పురం సుధాకర్. రామ్ రెడ్డి. నారాయణరెడ్డి. వీరేందర్. మనోహర్ శర్మ. అశోక్. బుచ్చి రాములు. వీర్ శెట్టి. విట్టల్ రెడ్డి. మల్లప్ప వీరమణి. లలితి. అరుణ. ఉమారాణి. ప్రమీల. తదితర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సిద్ధేశ్వర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి జిల్లా లింగాయత్ గౌరవ అధ్యక్షులు సిద్దేశ్వర్ సతీమణి అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, చైర్మన్ శివకుమార్, మాజీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి లు సిద్దేశ్వర్ సతీమణి పార్థివదేహానికి నివాళులు అర్పించి సిద్దేశ్వర్ కు ధైర్యం చెప్పారు... ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు...ఎమ్మెల్యే వెంట రామప్ప, జలందర్, చింటూ ఉన్నారు

# పైలెట్ సర్వే పై, రైతుల ఆందోళన.

వట్టిపల్లి మండలంలోని షాహెద్ నగర్ ( గట్టుపల్లి) గ్రామ వ్యవసాయ భూముల పైలెట్ సర్వే నిర్వహిస్తున్నారు డ్రోని సర్వే, సర్వే నంబర్లలో గల భూముల కొలతలు పూర్తి అయినవి. రైతులకు భూమి కబ్జా ఎంత? పట్ట ఎంత ?వివరణతో నోటీసులు ఇచ్చినారు. తక్కువ, ఎక్కువ ,ఏవైనా పొరపాట్లు జరిగితే సరిదిద్దడానికి ఫారం నంబరు 11 అప్లై చేసుకోమని, కొంత సమయము ఇచ్చినారు. సుమారు 50 మంది రైతులు ఫారం నెంబర్ 11 అప్లై చేసినారు. ఈరోజు మండల ఎంసీ, జిల్లా ఎడి, ఎమ్మార్వో ,గ్రామానికి విచారణ నిమిత్తం రావడం జరిగింది. రైతులు పలు అనుమానాలు వెలుబుచ్చినారు. శివారు సరిహద్దులు ,సర్వే నంబర్ సరిహద్దులు, నిర్ణయించాలని పట్టుబట్టినారు. కచ్చితంగా హద్దులు నిర్ణయించిన తర్వాతనే మిగిలిన సర్వే పనులు చేయాలని ,ఎడి శ్రీనివాస్,



# అక్రమంగా మొరము, ఇసుక ,రాళ్లు, తరలిస్తున్న వాహనాలపై కేసు నమోదు.

**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలంలో గత కొంతకాలంగా ప్రభుత్వము నుండి ఎలాంటి అనుమతులు లేకుండా మోరము, రాళ్లు, ఇసుక అక్రమంగా తరలిస్తున్న వాహనాలను పట్టుకుని డ్రైవర్ ,యజమానులపై కేసులు నమోదు చేసినట్లు వట్టిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ లవ కుమార్ తెలియజేసినారు. తేదీ 26 బి8 -25 నాడు ఒక ట్రాక్టర్ టిప్పర్ జెసిబి వాటి నంబర్లు, టిఎస్ 15 యు సి 0017, టీఎస్ ఒకటి ఐదు యు సి 0016, టిప్పర్ నెంబర్ ఏపీ 12 వి 8 5 7 7, జెసిబి నెంబర్ టిఎస్ 3 5%ఖ% 9 1 0 6. తేదీ 28 -9-25 నాడు రెండు ట్రాక్టర్లు ,నంబరు టీఎస్ 1 5 యు ఈ 8 2 9 4, జెసిబి నంబర్ టిఎస్15 ఎఫ్ క్యు 0519 . తేదీ 16- 9- 25 నాడు ఎర్రరాయి లారీ నంబరు,కెఎ3 8-76 73 పై నంబర్లు గల వాహనాలపై కేసు నమోదు చేసినట్లు, ఎస్సై లవ కుమార్ తెలిపినారు .ఈ తనిఖీలో ఎస్సై తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.